సాక్షి రంగారెడ్డి
శుక్రవారం । 4 । ఆగస్టు । 2023



అవగాహన పెరగాలి

అవయవదానంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 8లో ▸



ఆటో బోల్తా

జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో ఆటో బోల్తాపడ్డ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. 8లో ▸



బాలుడికి కాలేయ మార్పిడి

అవయవదానంపై అపోహలు సరికావని ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ అన్నారు. 8లో ▸

న్యూస్‌రీల్

గ్రంథాలయాల నిర్వహణలో అలసత్వం వద్దు



బడంగ్‌పేట్‌లోని జిల్లా గ్రంథాలయంలో సమీక్షిస్తున్న సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి

బడంగ్‌పేట్: గ్రంథాలయాల నిర్వహణలో అలసత్వం తగదని, సమష్టిగా అభివృద్ధికి కృషి చేద్దామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి అన్నారు. బడంగ్‌పేటలోని జిల్లా గ్రంథాలయంలో గురువారం జిల్లాలోని శాఖా గ్రంథాలయాల లైబ్రేరియన్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో గ్రంథాలయాలకు ప్రాముఖ్యత ఎంతో పెరిగిందని అన్నారు. అందుకు తగ్గట్టుగానే గ్రంథపాలకుల పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. శాఖా గ్రంథాలయాల్లో వసతుల మెరుగుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. పాఠకుల కోరిక మేరకు పుస్తకాలు సమకూర్చడానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. ఆన్‌డిమాండ్ రిజిస్టర్ వివరాలు ఎప్పటికప్పుడు జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

షాద్‌నగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు అన్నారు. ఈనెల 9న శంషాబాద్‌లో నిర్వహించే మహా పడావ్ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను గురువారం షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రి ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. చట్టాలను సరిగా అమలు చేయకపోవడంతో కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 9న శంషాబాద్‌లో మహా పడావ్ పేరుతో నిర్వహించే కార్యక్రమానికి అన్ని వర్గాల కార్మికులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, చంద్రబాబు, బాలరాజు, మల్లేశ్, ఆటో రాజు, అనిత, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రావిర్యాల పెద్ద చెరువుకు నిధులు మంజూరు

మహేశ్వరం: మండలంలోని రావిర్యాల పెద్ద చెరువు సుందరీకరణకు రూ.6.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని విద్యాశాఖ మంత్రి పి.సబితారెడ్డి వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఆమె మాట్లాడుతూ.. రావిర్యాల చెరువును అభివృద్ధి చేసి మినీ ట్యాంకుబండ్‌లా తయారు చేస్తామన్నారు. మంజూరైన నిధులతో చెరువు సుందరీకరణతో పాటు చెరువుకట్టపై లైటింగ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. చందన చెరువు కట్టమీద మహనీయుల విగ్రహాలతో మినీ ట్యాంకుబండ్‌గా మారిందన్నారు. చెరువుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్న ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

మెట్రో రైలును పొడిగించండి



సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు: శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కందుకూరు వరకు ప్రకటించిన మెట్రోరైలును కడ్తాల్ వరకు పొడిగించాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అభ్యర్థించారు.అసెంబ్లీ ఆవరణలో గురువారం శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంత్రి హరీశ్‌రావ్‌ను ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలని సీఎం ఆదేశించారని చెప్పారు.




మాఫీ.. హ్యాపీ

రైతులకు రూ.19 వేల కోట్ల రుణమాఫీ చేసినందుకు విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల ఎమ్మెల్యేలతో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, కిషన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

– సాక్షి, రంగారెడ్డి జిల్లా





షాబాద్: రుణమాఫీ చేసినందుకు కుమ్మరిగూడలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి తదితరులు

సర్వేయర్ల కొరత.. కుదరని కొలత

షాద్‌నగర్‌కు చెందిన చంద్రశేఖర్ తనకున్న ఆరెకరాల వ్యవసాయ భూమిలో వెంచర్ ఏర్పాటు చేయాలని భావించాడు. నక్షబాట విషయంలో ఇతర రైతులతో వివాదం తలెత్తింది. దీంతో ఆయన ఆ నక్షబాట సరిహద్దులు నిర్ధారించాల్సిందిగా కోరుతూ ఆరు నెలల క్రితం సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఇప్పటికీ సర్వేయర్ రాలేదు. హద్దులు నిర్ధారించలేదు. ఆయా రైతుల మధ్య నెలకొన్న వివాదం మరింత పెరిగి పెద్దదైంది. చివరికి ఒకరిపై మరొకరు దాడి చేసుకునే వరకు వెళ్లింది.

ఇబ్రహీంపట్నంకు చెందిన రాజేందర్ సోదరుల మధ్య వారసత్వ భూముల పంపకాల విషయంలో వివాదం తలెత్తింది. మొత్తం భూ విస్తీర్ణం.. సరిహద్దుల నిర్ధారణ కోసం మీ సేవ ద్వారా మండల సర్వేయర్‌కు దరఖాస్తు చేసుకున్నారు. నాలుగు నెలలైనా..ఇప్పటికీ పూర్తి కాలేదు.

27 మండలాలకు ఉన్నది 13 మంది

- జిల్లాలో 14 పోస్టులు ఖాళీ
- ఉన్నవారిపై తప్పని భారం
- ఒక్కొక్కరికి రెండు మండలాలు కేటాయింపు
- దరఖాస్తుదారుల ఎదురుచూపులు



సాక్షి, రంగారెడ్డిజిల్లా: వందలాది మంది రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ భూముల సర్వే, సరి హద్దుల నిర్ధారణ కోసం నెలల తరబడి నిరీక్షిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 601 గ్రామాల పరిధిలో 575 విలేజ్ మ్యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 545 మ్యాపులను పరిశీలించి, వాటిని ధరణిలో నమోదు చేయించారు. ఏడు గ్రామాలకు సంబంధించిన మ్యాపులు మిస్సయ్యాయి. 1,67,550 టిపాన్‌లకు ప్రస్తుతం1,12,858 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో 54,692 టిపాన్‌లు కన్పించకుండా పోయాయి. ఆర్ఎస్ఆర్/సెత్వార్ 598కి 372 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. 226 కన్పించకుండా పోయాయి. వీటి సర్వే కోసం ఆయా ప్రాంతాల్లోని భూ బాధితులు మీ సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. నిజానికి దరఖాస్తు చేసిన 45 రోజుల్లోనే సర్వే పూర్తి చేసి రిపోర్టు జారీ చేయాల్సి ఉంది. సర్వేయర్ల కొరత కారణంగా బాధితులకు నెలల తరబడి ఎదురు చూపులు తప్పడం లేదు. రోజుల తరబడి సర్వే పెండింగ్‌లో ఉండడంతో రైతుల మధ్య వివాదం మరింత ముదిరి.. పరస్పర దాడులు, కుటుంబసభ్యుల మధ్య తీరని అగాధానికి కారణమవుతోంది.

ఏళ్ల తరబడి పోస్టులు ఖాళీ

భూ కొలతలకు ప్రభుత్వ సర్వేయర్లతో పాటు ప్రైవేటు సర్వేయర్లను వినియోగిస్తుంటారు. వివాదాస్పద భూములు, కోర్టు కేసులు, తక్కువ విస్తీర్ణం, సరిహద్దు వివాదాలు ఉన్న భూముల సర్వేకు ప్రభుత్వ సర్వేయర్లను ఆశ్రయిస్తుంటారు. భూ క్రయవిక్రయాలు ఎక్కువగా జిల్లాలోనే జరుగుతున్నాయి. భూ విస్తీర్ణంతో పాటు హద్దుల విషయంలో దాయాదులు, పొరుగు రైతులు, వ్యాపారుల మధ్య వివాదాలు తలెత్తుతుంటాయి. ప్రైవేటు సర్వేయర్లు ఇచ్చే రిపోర్టులకు కోర్టు కేసుల్లో ప్రాముఖ్యత ఉండదు. దీంతో మెజార్టీ బాధితులు ప్రభుత్వ సర్వేయర్లను ఆశ్రయిస్తుంటారు. జిల్లాలో 27 మండలాలు ఉండగా, ఒక్కో మండలానికి ఒక్కో సర్వేయర్ ఉండాల్సి ఉంది. జిల్లాలో ప్రస్తుతం 13 మంది మాత్రమే పని చేస్తున్నారు. ఏళ్ల తరబడి నియామకాలు చేపట్టకపోవడం, ఉన్నవాళ్లు కూడా ఇతర శాఖలకు డిప్యూటేషన్లపై వెళ్లిపోవడంతో సర్వేయర్ల కొరత తలెత్తింది. చేసేది లేక అధికారులు ఒక్కో సర్వేయర్‌కు రెండు మండలాల బాధ్యతలను అప్పగించడంతో భూ కొలతల విషయంలో జాప్యం జరుగుతోంది.

ఇన్‌స్పెక్టర్లు లేక ఏడీపైనే భారం

మండల ఆఫీసుల్లోనే కాదు జిల్లా స్థాయిలోని అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ) ఆఫీసులోనూ ఇదే పరిస్థితి. వీరు పూర్తిగా మండల సర్వేయర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. నిజానికి ఏడీ కింద ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు ఉండాలి. మండల స్థాయిలో పరిష్కారం కాని వివాదాస్పద భూముల సర్వేకు సంబంధించి ఫిర్యాదులు ఇక్కడికి ఎక్కువగా వస్తుంటాయి. ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి రిపోర్టు ఇవ్వాల్సి ఉంది. జిల్లాలో ఇన్‌స్పెక్టర్లు లేకపోవడంతో ఆయా పనులు సైతం ఏడీనే చేయాల్సి వస్తోంది. ఫలితంగా రైతుల సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోలేకపోతున్నాయి. భూ సర్వే కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి, రిపోర్టుల కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తుండడం ఇబ్బందిగా మారింది. సరిహద్దులను నిర్ణయించడంలో జాప్యం చోటు చేసుకుంటుండటంతో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.



కుమ్మరిగూడలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

రైతు సంక్షేమమే ధ్యేయం

- జెడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి

షాబాద్: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే రుణమాఫీ చేసిందని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో రూ.22 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం జెడ్పీటీసీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి, సర్పంచ్ కేతనతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. చేసిన అభివృద్ధిని చూపి ఆశీర్వాదం కోరదామని అన్నారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్‌రావు, సహకార సంఘం చైర్మన్ శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మద్దూరు మల్లేశ్, మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, పొన్న నర్సింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ నాయకుడు పీసరి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా పల్లెలు

ప్రభుత్వ నిధులతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పోతుగల్, సీతారాంపూర్, ముద్దెంగూడ గ్రామాల్లో హరితహారం నర్సరీలను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. 70 ఏళ్ల కాలంలో జరగని అభివృద్ధి తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. రూ.వేల కోట్లతో అభివృద్ధి పను లు చేపట్టడంతో పల్లెలన్నీ ఆదర్శంగా మారుతున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో డీపీవో శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ సీఈఓ దిలీప్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ ప్రభాకర్, ఏపీడీ నీరజ, డీఎల్పీవో శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ అనురాధ, ఎంపీఓ హన్మంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ పాల్గొన్నారు.

‘పల్లె ప్రగతి’లో నిర్లక్ష్యం తగదు



నాగన్‌పల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ తదితరులు

- అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పల్లె ప్రగతి పనుల్లో నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ సూచించారు. మండలంలోని నాగన్‌పల్లి, కర్ణంగూడ, తులేకలాన్, ఉప్పరిగూడ గ్రామాల్లో జెపీఎస్‌ల పనితీరుపై వేసిన త్రిసభ్య కమిటీ బృందంతో కలిసి గురువారం గ్రామాల్లో పర్యటించారు. పల్లె ప్రకృతి వనాలు, కంపోస్టుయార్డు, వైకుంఠధామాలు, నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో కంపోస్టు యార్డుల నిర్వహణ సక్రమంగా లేదని అన్నారు. నర్సరీల్లో మొక్కలు ఏపుగా పెరిగాయని, కనీసం వాటిని మార్చడం లేదని మండిపడ్డారు. గ్రామాభివృద్ధికి అవసరమయ్యే బడ్జెట్ ఎలా తయారు చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పనితీరు మార్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి సుధాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ క్రాంతికిరణ్, ఎంపీఓ లక్పతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డుకున్న పారిశుద్ధ్య కార్మికులు

పారిశుద్ధ్య కార్మికులు అడిషనల్ కలెక్టర్‌ను అడ్డుకున్నారు.సమస్యలు పరిష్కరించాలని కొద్ది రోజులుగా ఇబ్రహీంపట్నంలో పారిశుద్ధ్య కార్మికులు రిలే దీక్షలు చేస్తున్నారు.గురువారం నాగన్‌పల్లి పర్యటన ముగించుకొని ఇబ్రహీంపట్నంవస్తున్న ప్రతిమాసింగ్ కారుకు అడ్డు తగిలారు.అప్రమత్తమైన పోలీసులు కార్మికులను చెదరగొట్టే ప్రయత్నం చేస్తుండ గా అడిషనల్ కలెక్టర్ వారించి వారితో మాట్లాడారు. అనంతరం కార్మికులు ఆమెకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పంచాయతీ యూనియన్ జిల్లా కోశాధికారి దేవదాసు,సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గరాములు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు రిజర్వేషన్ల కేటాయింపు

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్, సికింద్రాబాద్ ఎక్సైజ్ జిల్లాల పరిధిలో మద్యం షాపుల రిజర్వేషన్‌ను లాటరీ పద్ధతి ద్వారా కేటాయించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లాటరీ పద్ధతిన రిజర్వేషన్లను ఖరారు చేశారు. హైదరాబాద్ ఎక్సైజ్ జిల్లాలో మొత్తం 80 దుకాణాలకు ఎస్టీలకు 1 , ఎస్సీలకు 4, గౌడ సామాజిక వర్గానికి 5, సికింద్రాబాద్ ఎక్సైజ్ పరిధిలోని 99 మద్యం షాపులకు ఎస్టీలకు 1, ఎస్సీలకు 7, గౌడ సామాజిక వర్గానికి-6 దుకాణాలను కేటాయించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, హైదరాబాద్ సికింద్రాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు విజయ్, పవన్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యాదయ్య, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఆశన్న, గిరిజనాభివద్ధి అధికారిణి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లకు పోస్టింగ్‌లు

సాక్షి, రంగారెడ్డిజిల్లా: సాధారణ ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇప్పటి వరకు ఇక్కడ పని చేసి ఇతర జిల్లాలకు వెళ్లిన వారి స్థానంలో కొత్తగా వచ్చిన 26 మంది తహసీల్దార్లకు జిల్లాలోని పలు మండలాల్లో పోస్టింగ్‌లు ఇచ్చారు.ఈ మేరకు మల్టీ జో న్-2 పోస్టులకు సంబంధించిన ఆర్డర్లను కలెక్టర్ హరీశ్ జారీ చేశారు.బదిలీపై వెళ్లినవా రిలో కొంత మంది బుధవారం రిలీవ్ కాగా,మరికొంత మంది గురువారం రిలీవ్ అయ్యారు. వారి స్థానాల్లో కొత్తగా వచ్చిన వారు బాధ్యతలు స్వీకరించారు.

తహసీల్దార్ పేరు	పోస్టింగ్
సీహెచ్ నాగయ్య	సి-సెక్షన్ సూపరింటెండెంట్, లీగల్ సెల్ ఇన్‌చార్జి
జగదీశ్వర్	డీఏఓ/షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం
ఎస్.జనార్ధన్‌రావు	డీఏఓ/రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం
అమరజ్యోతి	స్పెషల్ తహసీల్దార్, యూఎల్‌సీ, మేడ్చల్ జిల్లా
పాక రమేష్	స్పెషల్ తహసీల్దార్, యూఎల్‌సీ, మేడ్చల్ జిల్లా
డీఎస్ రజని	ఇ-సెక్షన్ కలెక్టరేట్
డి.శ్రీనివాసరెడ్డి	లాండ్ ప్రొటెక్షన్ సెల్
ఇ.నవీన్	మేడ్చల్ మండలం
వీవీఎల్ చంద్రకళ	ఇబ్రహీంపట్నం
జి.శ్రీకాంత్‌రెడ్డి	యాచారం
జి.సునీత	హయత్‌నగర్
కె.శివకుమార్	మాడ్గుల
జి.కృష్ణయ్య	చేవెళ్ల
ఎం.సురేందర్	శంకర్‌పల్లి
అన్వర్	కడ్తాల్
గిరిజ	ఆమనగల్లు
కె.గోపాల్	కందుకూరు
కృష్ణ	సరూర్‌నగర్
ఎండీ జహీరుద్దీన్	నందిగామ
కె.జానకి	కొత్తూరు
పి.వేణుగోపాల్	రాజేంద్రనగర్
కె.మాధవిరెడ్డి	బాలాపూర్
జి.పార్థసారథి	షాద్‌నగర్
పి.అయ్యప్ప	తలకొండపల్లి
సీహెచ్ లలిత	డీఏఓ/చేవెళ్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయం
వెంకటేశ్వర్లు	డీఏఓ/ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ కార్యాలయం

ఆ భూములు మావే..



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

- మా భూములు మాకే కావాలి
- మూడు తరాలుగా పొజిషన్‌లో ఉన్నాం..
- ‘ధరణి’లో మా పేర్లు నమోదు చేయండి
- కొండకల్ ‘బిలాదాఖలా’ భూములపై రైతుల విజ్ఞప్తి
- ‘సాక్షి’ కథనంతో రెవెన్యూ అధికారుల్లో కలవరం

సాక్షి, రంగారెడ్డి జిల్లా: శంకర్‌పల్లి మండలం కొండకల్ రెవెన్యూ పరిధి.. సర్వే నంబర్ 555లోని బిలాదాఖలా భూముల అంశంపై గతనెల 28న సాక్షిలో ‘అడ్రస్ లేని భూములకు సర్వే నంబర్’ శీర్షికన ప్రచురితమైన కథనం జిల్లా రెవెన్యూ అధికారులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మూడు తరాలుగా పొజిషన్‌లో ఉన్న రైతులను కాదని, తక్కువ ధరకు వారి నుంచి భూములను కొల్లగొట్టిన రియల్ వ్యాపారుల పేర్లను ‘ధరణి’లో నమోదు చేయడంపై ఇంటా బయటా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భూములను కొల్లగొట్టిన వారిలో ప్రభుత్వ పెద్దలు కూడా ఉండటంతో పైస్థాయి అధికారులు కూడా ఈ అంశంపై కిమ్మనడం లేదు. ఇప్పటికే భూములు కొనుగోలు చేసి తమ పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యాపారులు సైతం ‘సాక్షి’ కథనంతో అప్రమత్తమయ్యారు. తమ పేర్లు ధరణి వెబ్‌సైట్‌లో కన్పించకుండా జాగ్రత్తపడ్డారు. అధికారులు కూడా ఇందుకు సహకరిస్తుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఆ నష్టపరిహారం ఎవరి ఖాతాలో..?

కొండకల్–మోకిల గ్రామాల మధ్య 117.16 ఎకరాల బిలాదాఖలా భూములు ఉన్నాయి. స్థానికంగా ఉన్న 97 మంది రైతులు ఏళ్ల తరబడి ఈ భూములను సాగు చేసుకుంటున్నారు. వీరి వద్ద ఎ లాంటి రికార్డులు లేకపోవడంతో దివంగత నేత వైఎస్సార్ హయాంలో ఈ భూములను ఆయా రైతులకు అసైన్డ్ చేశారు. ఆ మేరకు వారికి అసైన్డ్ పట్టాలు జారీ చేశారు. పట్టాలైతే ఇచ్చారు కానీ.. ఆయా రైతుల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయలేదు. ధరణి పోర్టల్‌లోనూ వారి పేర్లు ఎక్కించలేదు. దళారులు రైతులను మభ్యపెట్టి వారి నుంచి చాలా అగ్గువకు ఈ భూములను కొల్లగొట్టి.. బడా రియల్టర్లకు గుట్టుగా అంటగట్టినట్లు తెలిసింది. అంతేకాదు ఇందుకు ఇటు ప్రభుత్వంలోని పెద్దలు..రెవెన్యూ అధికారులు సహకరించారు. ఇదిలా ఉంటే ఇదే భూముల మధ్య నుంచి (3.23 ఎకరాలు) రేడియల్ రోడ్డు వేశారు. ఇందుకు ప్రభుత్వం చెల్లించిన నష్టపరిహారం ఎవరిఖాతాల్లో జమ చేశారనేది ప్రశ్నార్థకంగా మారింది. సంబంధిత అధికారుల వద్ద సరైన స మాధానం లభించడం లేదు.

తహసీల్దార్ ఆఫీసు మెట్లెక్కిన రైతులు

కొండకల్ రెవెన్యూ పరిధిలోని బిలాదఖలా భూములు తమవేనని.. తాత, ముత్తాతల నుంచి ఈ భూములను తామే సాగు చేసుకుంటున్నామని.. ఈ భూములపై తమకే సర్వ హక్కులు ఉ న్నాయని.. ధరణి పోర్టల్ సహా ఇతర రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లు నమోదు చేయాలని పేర్కొంటూ ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు మరోసారి తహసీల్దార్ కార్యాలయం మెట్లెక్కారు. ఈ మేర కు గురువారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఏడీ సర్వే రిపోర్టులో 97 మంది రైతుల పేర్లు ఉన్నప్పటికీ..వారి పేర్లను ఇప్పటి వరకు ధరణిలో నమోదు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అంతుచిక్కడం లేదు. ముందు నుంచి పొజిషన్‌లో ఉన్న రైతుల పేర్లు లేకుండా ఆ తర్వాత కొనుగోలు చేసిన వ్యాపారుల పేర్లు ధరణిలో ఎలా నమోదయ్యాయంటే.. సంబంధిత అధికారుల వద్ద సరైన సమాధానం లేదు.

రిలయన్స్ పేరుతో ఫేక్ లెటర్

- రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులుగా చెప్పుకుంటూ విద్యాశాఖకు లేఖ
- కాలేజీల్లో వసతులు కల్పిస్తామని హామీ
- ప్రతిపాదనలు పంపాలని కోరిన విద్యాశాఖ కార్యదర్శి
- ఫేక్ లెటర్‌గా గుర్తించి సీసీఎస్‌లో ఫిర్యాదు, కేసు నమోదు

హిమాయత్‌నగర్: ప్రముఖ వ్యాపార వేత్త ముఖేష్ అంబానీకి చెందిన 'రిలయన్స్ ఫౌండేషన్' పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫేక్ లెటర్లు సర్క్యులేట్ అవుతున్నాయి. ఫౌండేషన్ ప్రతినిధులుగా చెప్పుకుంటున్న సుబ్బారావు, గౌతమ్‌రెడ్డి అనే వ్యక్తులు విద్యాలయాల్లో అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని ఏపీ, తెలంగాణలోని విద్యాశాఖ అధికారులను కలిసి లేఖలు అందజేస్తున్నారు. వారి మాటలు నిజమని నమ్మిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ రాష్ట్రంలోని అన్ని కాలేజీల్లో అవసరమైన వసతులపై వివరాలు వెల్లడించాలని సంబంధిత అధికారులనుఏ ఆదేశించారు. ఈ విషయం కాస్తా 'రిలయన్స్ ఫౌండేషన్'కు చేరడంతో అసలు రంగు బయటపడింది. అలాంటి వ్యక్తులు ఎవరూ తమ సంస్థలో పనిచేయడం లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఫౌండేషన్ ప్రతినిధి సచిన్ యశ్వంత్ గురువారం హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విద్యాశాఖ కార్యదర్శినే నమ్మించారు

'రిలయన్స్ ఫౌండేషన్' దేశవ్యాప్తంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు కాలేజీల్లో విద్యా, వైద్యం, క్రీడలు, మహిళా సాధికారత, ఆర్ట్స్, కల్చర్, హెరిటేజ్ అండ్ అర్బన్ రిలేటెడ్ ప్రాజెక్టులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని సుబ్బారావు, గౌతమ్ రెడ్డి అనే వ్యక్తులు 'రిలయన్స్' ఫౌండేషన్ పేరుతో బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియేట్ సీఈఓ జయప్రద, డిప్యూటీ డైరెక్టర్ ఎం.లక్ష్మారెడ్డిలను సంప్రదించారు. సంస్థ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జి ఎలిజిబెత్ సంతకాలను ఫోర్జరీ చేసిన లెటర్లను వారికి అందజేశారు. సదరు అధికారులు ఆయా లేఖలను విద్యాశాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్‌కు పంపారు. దీంతో ఆయన రాష్ట్రంలోని 280 కాలేజీల్లో అవసరమైన వసతులపై నివేదికలు అందజేయాలని కోరుతూ ఆదేశాలు జారీ చేశారు.

బయటపడింది ఇలా..

మా రాష్ట్రంలో మీ ఫౌండేషన్ ద్వారా చేపట్టబోతున్న సేవలకు అభినందనలు తెలుపుతూ, కాలేజీల వారీగా అవసరమైన వసతులపై విద్యాశాఖ అధికారులు ముంబైలోని రిలయన్స్ ఫౌండేషన్‌కు లేఖ రాశారు. ఈ లెటర్‌ను చూసిన నివ్వెర పోయిన రిలయన్స్ అధికారులు తాము ఇలా ఎవరికీ ఏదీ చేస్తామని చెప్పలేదని తేల్చి చెప్పింది. దీనిపై అప్రమత్తమైన రిలయన్స్ ఐటీ సిబ్బంది లెటర్‌ను పరిశీలించగా.. ఇంగ్లీష్ లెటర్స్‌లోని 'రిలయన్స్'లో వచ్చే 'సీ' లెటర్‌ను తొలగించి 'ఎస్' లెటర్‌తో లేఖను రూపొందించి ఇటు విద్యాశాఖను, ప్రభుత్వాన్ని, ప్రజల్ని మోసం చేస్తున్నట్లు గుర్తించారు. ఇప్పటికే ఏపీలో ఇద్దరిని అరెస్టు చేయగా..సీసీఎస్ పోసులు సుబ్బారావు, గౌతమ్‌రెడ్డిల కోసం గాలిస్తున్నారు. కొంతకాలంగా వారు తమ ఫౌండేషన్‌లో సభ్యులుగా చేర్చుతామని అమాయకులను మోసం చేస్తున్నట్లు గుర్తించామని ఫౌండేషన్ ప్రతినిధి సచిన్ యశ్వంత్ ఫిర్యాదులో పేర్కొన్నారు.

లొకేషన్‌కు రప్పించి దోచేశారు..

బంజారాహిల్స్: గే యాప్‌లో ఛాటింగ్ చేస్తుండగా హాయ్.. హాయ్.. అంటూ పలకరించుకున్నారు.. కొద్ది సేపటిలోనే ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. మా ఇంటికి రావాలంటూ అవతలి వ్యక్తి ఆహ్వానం మేరకు వెళ్లిన యువకుడిని కత్తితో బెదిరించి బ్రాస్లెట్‌తో పాటు నగదు లాక్కున్న ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బంజారాహిల్స్ రోడ్ నంబర్–12 ప్రాంతానికి చెందిన యువకుడు(23) ఈ నెల 1న తన గేలకు సంబంధించి గ్రైండర్ యాప్‌లో చాటింగ్ చేస్తుండగా అవతలి వైపు నుంచి అఫ్రిది అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. ఇద్దరు కాసేపు చాటింగ్ చేసుకున్న తరువాత తన గదికి రావాలంటూ అఫ్రిది లొకేషన్ పంపాడు. దీంతో సదరు యువకుడు అఫ్రిది గదికి వెళ్లగా కత్తి చూపించి న్యూడ్ వీడియోలు, ఫొటోలు తీశాడు. బలవంతంగా అతడి చేతికి ఉన్న బ్రాస్లెట్‌తో పాటు గొలుసు, రూ. 2వేల నగదు, డెబిట్, క్రెడిట్ కార్డులు లాక్కున్నాడు. ఈ విషయం ఎవరికైనా చెబి తే చంపేస్తానంటూ బెదిరించాడు. అక్కడి నుంచి తప్పించుకొచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు అఫ్రిదిని రౌడీషీటర్‌గా గుర్తించారు.

అదే తరహాలో మరో యువకుడిని..

నిందితుడు అఫ్రిది ఇదే తరహాలో మరో యువకుడిని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 భోళానగర్‌లోని తన గదికి రప్పించాడు. అనంతరం కత్తితో బెదిరించి దుస్తులు విప్పించి నగ్న దృశ్యాలు వీడియో తీయించాడు. వీడియోలు ఎందుకు తీస్తున్నావంటూ నిలదీయగా అతడిపై దాడి చేయడమే కాకుండా తన స్నేహితుడు హరున్‌తో కలిసి దాడి చేసి రూ. 7వేల నగదు, ఉంగరం లాక్కున్నాడు. కేసు నమోదు చేశారు.

రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

రాష్ట్ర సహకార సంఘం ఛైర్మన్ రాజావరప్రసాద్



కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

షాద్‌నగర్: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని రాష్ట్ర సహకార సంఘం ఛైర్మన్ రాజావరప్రసాద్ అన్నారు. రైతు రుణ మాఫీపై ప్రకటన చేయడంతో గురువారం షాద్‌నగర్ పీఏసీఎస్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమైఖ్య పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా వెనుకబాటుకు గురైందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక ప్రభుత్వం చేపడుతున్న విధానాలతో వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో చాలా మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతున్నారని పేర్కొన్నారు. రైతులను రాజుగా మార్చేందుకు ప్రభుత్వం రైతు బంధు, రైతు బీమా, నిరంతర విద్యుత్ సరఫరా, ఎరువులు, విత్తనాల పంపిణీ చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామీని అమలు చేయడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించమని చెప్పినా సీఎం అంగీకరించలేదన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ బక్కన్న యాదవ్, వైస్ ఛైర్మన్ చల్లా పాండురంగారెడ్డి, సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా

పలువురికి గాయాలు



బోల్తాపడిన ఆటో

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలంలో ఆటో బోల్తాపడ్డ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..చలివేంద్రంపల్లి నుంచి ఎదిర గ్రామంలో వరినాట్లు వేయడానికి వెళుతున్న మహిళా కూలీల ఆటో గురువారం బోల్తాపడింది. ఆటోలో 16 మంది ప్రయాణిస్తుండగా 12 మందికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన మహిళలను కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ఎస్ఐ సక్రమ్‌ను వివరణ కోరగా తనకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

అత్తగారింటికి వెళ్తూ..

- బైక్ ప్రమాదంలో వ్యక్తి మృతి
- బుల్కాపురం వద్ద ఘటన



కుమార్ మృతదేహం

శంకర్‌పల్లి: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బుల్కాపురం గ్రామ శివారు వద్ద గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం చిట్కుల్ పంచాయతీకి చెందిన ఉప్పరి కుమార్(37) బైక్‌పై అత్తగారి ఊరైన శంకర్‌పల్లి మండలం మోకిలకు వెళ్తుండగా.. బుల్కాపురం శివారులో ప్రమాదానికి గురయ్యాడు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే ప్రాణం వదిలాడు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై స్పష్టత రాలేదు. విషయం తెలుసుకున్న శంకర్‌పల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కుమార్‌కు భార్య కృష్ణవేణి, కుమారుడు రిత్విక్, కుమార్తె శివస్పందన ఉన్నారు. కృష్ణవేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ రెడ్డి తెలిపారు.

ఆరేళ్ల బాలుడికి కాలేయ మార్పిడి

ఉస్మానియా ఆస్పత్రి వైద్యుల ఘనత



బాలుడికి కేక్ తినిపిస్తున్న డాక్టర్ నాగేందర్



పూర్తిగా కోలుకున్న తండ్రి, కొడుకులు చెన్నయ్య, సాయిప్రణీత్

అఫ్జల్‌గంజ్: అవయవదానంపై చాలా మందికి అపోహలు ఉన్నాయని అవి సరికావని, జీవన్మృతుల్లో ఒకరి నుంచి 9 అవయవాల ద్వారా ఇతరులకు ప్రాణదానం చేయవచ్చని, ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ అన్నారు. జాతీయ అవయవ దాన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో ఆరేళ్ల బాలుడికి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం వైద్యులు చేసిన కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు. కులకచర్ల మండలం, చెల్లాపూర్ గ్రామానికి చెందిన చెన్నయ్య, యశోద దంపతుల కుమారుడు సాయి ప్రణీత్ (6) రెండేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. స్థానిక వైద్యుల సూచనల మేరకు నిలోఫర్ ఆస్పత్రికి వెళ్లగా రోగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత అక్కడి వైద్యుల సూచన మేరకు నెల రోజుల క్రితం ఉస్మానియా ఆస్పత్రి వైద్యులను సంప్రదించారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ మధుసూదన్ నేతృత్వంలోని వైద్యుల బృందం బాలుడికి కాలేయం దెబ్బతిన్నట్లు గుర్తించి, కాలేయ మార్పిడి అవసరమని నిర్ధారించారు. కుమారుడి కోసం కాలేయం ఇచ్చేందుకు తండ్రి ముందుకు రావడంతో అతడి నుంచి 250 గ్రాముల కాలేయాన్ని సేకరించారు. సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, నిలోఫర్ వైద్యులు, నెఫ్రాలజీ, అనస్థీషియా తదితర విభాగాల సమన్వయంతో దాదాపు 20 గంటల పాటు శ్రమించి బాలుడికి కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. తండ్రీ, కొడుకు పూర్తిగా కోలుకోవడంతో గురువారం వారిని డిశ్చార్జి చేశారు. నగరంలో ఎక్కడా చిన్నపిల్లలకు కాలేయ మార్పిడి చేసే సౌలభ్యం లేదని, ఉస్మానియాలోని అత్యాధునిక పరికరాలు, నిష్ణాతులైన వైద్యుల సయన్వయంతోనే ఇది సాధ్యమయిందన్నారు. కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సలకు సాధారణంగా 20 యునిట్ల రక్తం అవసరమతుందని, కానీ ఈ బాలుడికి ఎక్కువ రక్తం అవసరం లేకుండానే విజయవంతంగా కాలేయ మార్పిడి చేశామన్నారు. కార్యక్రమంలో వైద్యులు మధుసూదన్, పాండూ నాయక్, పావనీ, మనీషా సహాయ్, ఆర్ఎంవో డాక్టర్లు శేషాద్రి, సాయిశోభా, ఎండీ రఫీ, విజయ్ భాస్కర్, నర్సింగ్ సూపరింటెండెంట్ సుజాత రాథోడ్ అవయవ దాతలు పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన పెరగాలి



అవయవదాతల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, తలసాని, మహమూద్ అలీ

గన్‌ఫౌండ్రీ: అవయవదానం ఎంతో గొప్పదని అవయవదానంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. గురువారం రవీంద్రభారతిలో జీవన్‌దాన్ సంస్థ ఆధ్వర్యంలో 13వ జాతీయ అవయవదాన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవదాల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ... అవయవా లను దానం చేయాలని తీసుకున్న నిర్ణయంతో ఎంతో మంది పునర్జన్మ పొందారన్నారు. రక్త సంబంధీకులు మన మధ్య లేకపోయినా మరొకరి రూపంలో మన మధ్యలోనే ఉంటారన్నారు. నుదిటి రాతను సైతం మార్చి ప్రాణాలను నిలిపిన బ్రహ్మలని కొనియాడారు. బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తుల అవయవ దానాల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. అత్యధిక అవయవదానాలు జరిగిన రాష్ట్రంగా తెలంగాణ ఘనతను కేంద్రప్రభుత్వం గుర్తించిందని ఢిల్లీలో జరిగిన జాతీయ అవయవదాన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రథమ బహుమతిని అందుకున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతోనే ఇది సాధ్యమైందన్నారు. మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ మాట్లాడుతూ ఆరోగ్యంపై అవగాహన పెంచుకుని ప్రాథమిక దశలోనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం పలువురు కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో శాసన సభ్యులు దానం నాగేందర్, శాసనమండలి సభ్యులు సురభి వాణీదేవి, ఎంఎస్ ప్రభాకర్, తెలంగాణ వైద్య మౌలిక వసతుల కల్పన సంస్థ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జీవన్‌దాన్ సంస్థ సభ్యులు స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

మహిళపై అసభ్యకర ప్రవర్తన.. వ్యక్తిపై కేసు

యాచారం: ఓ మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై యాచారం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని నల్లవెల్లికి చెందిన పేరుమళ్ల సామెల్ బుధవారం రాత్రి ఇదే గ్రామానికి చెందిన ఓ ఇంట్లోకి ప్రవేశించి అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు చంపుతానని బెదిరించాడు. దీంతో ఆందోళనకు గురైన బాధితురాలు 100కు ఫోను చేసి ఫిర్యాదు చేసింది. దీంతో వివరాలు సేకరించి సామెల్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ సైదయ్య తెలిపారు.

బాలుడి అదృశ్యం



మోహిద్

మీర్‌పేట: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ గోవిందు స్వామి కథనం ప్రకారం.. షరీఫ్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఇంతియాజ్ బావమరిది ఎండీ మోహిద్ (16) మానసిక పరిస్థితి సరిగ్గా లేదు. దీంతో కొన్ని రోజులుగా ఇంతియాజ్ వద్దే ఉంటున్నాడు. ఈ నెల 2న ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన మోహిద్ కనిపించకుండా పోయాడు. ఆచూకీ కోసం వెతికినా ప్రయోజనం లేకపోవడంతో ఇంతియాజ్ గురువారం పీఎస్‌లో ఫిర్యాదు చేయగా, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ



చంద్రకళ

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌గా వీవీఎల్ చంద్రకళ బాధ్యతలు స్వీకరించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో బదిలీపై వచ్చిన ఆమె గురువారం చార్జ్ తీసుకున్నారు.

'తొలిమెట్టు'పై శిక్షణ



శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు

కడ్తాల్: మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో తెలుగు భాషా, గణిత సామర్థ్యాల సాధనపై, గత రెండు రోజులుగా శిక్షణ తరగతులు నిర్వహించారు. కోర్స్ డైరెక్టర్, నోడల్ అధికారి జంగయ్య ఆధ్వర్యంలో, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు అరుణ, విజయ పర్యవేక్షణలో, రిసోర్స్‌పర్సన్స్ మల్లయ్యగౌడ్, సుశీల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. 1నుంచి ఐదో తరగతి వరకు బోధనా విధానాలను వివరించారు.

మహామ్మాయి ఆలయంలో నిత్య దీపారాధన



ఆలయంలో పూజలు చేస్తున్న ధర్మకర్తలు

ఇబ్రహీంపట్నం రూరల్: మహామ్మాయిదేవి ఆలయంలో నిత్యం దీపారాధన నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త నారని నర్సింహాగౌడ్ పేర్కొన్నారు. గురువారం అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఎంపీటీసీ సభ్యుడు కొప్పు జంగయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఆలయ పూజారి చనిపోవడంతో ఆలయాన్ని దేవాదాయ శాఖ పేరున రిజిస్ట్రేషన్ చేయించడం జరిగిందని తెలిపారు. వాగు పారడంతో హనుమాన్ దేవాయలంతో పాటు గుండం మునిగిపోయిందన్నారు. కలుషితమైన నీరు ఎక్కడా చేరడం లేదని స్పష్టంచేశారు. కొంత మంది ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మహామ్మాయి ఆలయంలో అన్ని కులాలు సమానమేనని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసే వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

మహిళ కిడ్నాప్ కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు

రంగారెడ్డి కోర్టులు: మతిస్థిమితం లేని మహిళను అపహరించిన కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధిస్తూ గురువారం ఎల్బీనగర్‌లోని నాల్గో అదనపు సీనియర్ చెప్పారు. ఏపీపీ శోభారాణి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వావిలాల రవీందర్ రెడ్డి అనే వ్యక్తి లారీ డ్రైవర్‌గా పని చేసేవాడు. 2019 జులై 5 రాత్రి అతను ఓ మతిస్థిమితం లేని మహిళను తన లారీలో ఎక్కించుకుని పరారయ్యాడు. అదే సమయంలో అటుగా వెళుతున్న ఓ విద్యార్థి దీనిని గుర్తించి సరూర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నా మర్నాడు నిందితుడిని అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు తరలించారు. కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతడికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.